

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

తెలుగుదేశం

**Voice of the leader**

పల్నాడు ఫార్మాసిటీలోని లారస్ ల్యాబ్ ప్రమాద ఘటన కలచి వేసింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. బాధిత కుటుంబాలను ఆదుకోవాలి.



వాతావరణం 32° 30° 31° 31°

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH



# వ్యూహాత్మకంగానే

## వైసిపి అడ్డాలోకి చంద్రబాబు ఎంట్రీ


> చంద్రబాబు వ్యూహంతో అధికార పార్టీ ఉక్కిరిబిక్కిరి అవుతున్నది. ఉత్తరాంధ్ర, రాయలసీమ, గోదావరి ప్రాంతాలలో జనసునామీ సృష్టించి తాజాగా నెల్లూరు జిల్లాపై దృష్టి సారించింది. చంద్రబాబు నెల్లూరు పర్యటన నేపథ్యంలో అక్కడి వైసీపీ నేతల వెన్నులో వణుకు మొదలైంది.

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నెల్లూరు పర్యటనకు కార్యాచరణ సిద్ధమైంది. ఈనెల 28, 29, 30 తేదీలలో మూడురోజుల పాటు నెల్లూరు జిల్లాలో పర్యటన జరుపనున్నారు. వైసీపీకి కంచుకోట కావటంతో నెల్లూరు పర్యటన టీడీపీకి ప్రతిష్ఠాత్మకంగా మారింది. చంద్రబాబు వ్యూహాత్మకంగానే నెల్లూరు పర్యటన ఎంచుకున్నారు. నెల్లూరు జిల్లాలో పర్యటన విజయవంతం అయితే ఆ ప్రభావం రాష్ట్రవ్యాప్తంగా పడుతుందనేది టీడీపీ వర్గాల అంచనా. కర్నూలు, గోదావరి, ఉత్తరాంధ్ర జిల్లాల పర్యటన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని చంద్రబాబు రోడ్ షో, సభలకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకాకుండా చూసే ప్రయత్నాలకు అధికార పార్టీ నాయకులు శ్రీకారం చుట్టారు. చంద్రబాబు పర్యటన విజయవంతం అయితే తమ పార్టీ అధినేతకు సంజాయిషీ చెప్పుకోవలసి వస్తుందనే భయం వారిని వెన్నాడుతోంది. అదేవిధంగా టీడీపీ శ్రేణులు సైతం ఇప్పటివరకు జరిగిన సభలకు మించి చంద్రబాబు పర్యటనను విజయవంతం చేసేందుకు పట్టుదలతో కృషి చేస్తున్నారు. అదే సమయంలో జనవరి నుంచి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నాలుగువందల రోజుల సుదీర్ఘ పాదయాత్రకు శ్రీకారం చుట్టనున్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో పాదయాత్ర కొనసాగేలా రూట్ మ్యాప్ సిద్ధమైంది. ఒక్కొక్క నియోజకవర్గంలో 3 లేదా 4 రోజుల పాటు పాదయాత్ర కొనసాగనున్నది. నేడో రేపో లోకేష్ పాదయాత్ర పేరు, ముహూర్తం అధికారికంగా ప్రకటించనున్నారు. ఒకవైపు చంద్రబాబు జిల్లా వారీగా వరుస పర్యటనలు, మరో వైపు లోకేష్ పాదయాత్ర సన్నాహాలతో తెలుగుదేశం పార్టీలో ఎన్నికల వేడి రాజుకున్నట్లయింది. ఈ పరిణామాల నేపథ్యంలోనే అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పార్టీ ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జ్‌లతో చంద్రబాబు ముఖాముఖి సమావేశాలు నిర్వహిస్తూ, ఆయా సెగ్మెంట్‌లలో పార్టీ పరిస్థితిపై సమీక్షిస్తున్నారు. అవసరమైన చోట్ల పనితీరు మార్చుకోవాలంటూ ఇన్‌ఛార్జ్‌లకు సూచిస్తున్నారు.

LISTEN WATCH

**అభిప్రాయం**

రంగా వర్థంతి కార్యక్రమాలలో వైసీపీకి ఎదురు దెబ్బ తగిలిందా?



| 92% | 5% | 3% |
|---|---|---|
| అవును | కాదు | చెప్పలేం |

రేపటి ప్రశ్న : ఏపీలో స్టేట్ స్పాన్సర్డ్ టెర్రరిజం నడుస్తోందన్న అఖిలపక్ష వాదన సరైనదేనా?

**చైతన్య దీపిక**



## ఆత్మసంతృప్తితోనే విజయం: రాష్ట్రపతి

ఏ రంగంలోనైనా ఆత్మసంతృప్తి చాలా ముఖ్యమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. హైదరాబాద్‌లోని నారాయణగూడ కేశవ్ మెమోరియల్‌ను మంగళవారం రాష్ట్రపతి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ తర్వాత విద్యార్థులు లేవనెత్తిన పలు అంశాలపై స్పందించారు. పెరుగుతున్న యువ జనాభా భారత్‌కు మరింత సానుకూలాంశమని అభిప్రాయపడ్డారు. మన విశిష్ట సంస్కృతే మన ప్రత్యేక గుర్తింపు అన్నారు. ఎంత ఎదిగినా మన మూలాలు, సంస్కృతిని మరవొద్దని విద్యార్థులకు సూచించారు. గ్రామమైనా, ఏజెన్సీ అయినా సొంత సంస్కృతిని చూసి గర్వపడాలని పిలుపునిచ్చారు. గ్రామం, ఏజెన్సీ నుంచి వచ్చామనే ఆత్మన్యూనతను రానీయొద్దని సూచించారు. మహిళలు అన్ని రంగాల్లో అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారని పేర్కొన్నారు.

**కొత్త హంగులతో చైతన్యరథం**

తెలుగులో తొలి మల్టీమీడియా ఈ-పత్రికగా చైతన్యరథం ఇప్పటి నుంచి మిమ్మల్ని అలరించబోతోంది. తెలుగుదేశం పార్టీ భావజాలాన్ని ప్రతి ఇంటికీ చేర్చడంతో పాటు, వర్తమాన అంశాలను ఆసక్తికరంగా మీ ముందుకు తీసుకురావటానికి చైతన్యరథం ఆధునాతన హంగులతో రూపుదిద్దుకుంది. కొత్త రూపురేఖలపై మీ సలహాలు, అభిప్రాయాలను info@chaitanyaratham.org కి పంపండి.

LISTEN MORE

ఉత్తరాంధ్ర పేజీ 2



రాష్ట్రీయం పేజీ 7



పేజీ 9



చైతన్యరథం పేజీ 14



చైతన్యరథం
https://www.telugudesam.org/

ప్రభుత్వ పాఠశాలలకు పైపై పనులు చేసి రంగులు వేస్తూ నాడు నేడు పేరుతో అభివృద్ధి చేస్తున్నామని వైసిపి నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారు. ఇదేనా అభివృద్ధి అంటే?

- కొండ్రు మురళీ మోహన్‌రావు, మాజీ మంత్రి



తెలుసుకోండి

ఇది తథ్యం

## దోపిడీ పాలన త్వరలోనే అంతం: అయ్యన్న పాత్రుడు

గొలుగొండ మండలం ఏటిగైరంపేటలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో మాజీమంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు పాల్గొన్నారు. అధికార వైసిపి నాయకులు చేస్తున్న దోపిడీ పాలన త్వరలో అంతమవుతుందని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి పంపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ దుర్మార్గపు పాలనలో ప్రజలు అవస్థలు పడుతున్నారని అయ్యన్న విమర్శించారు.

ఇదేం పాలన

## పింఛన్లు తొలగించడం అన్యాయం

మాడుగుల నియోజకవర్గంలో గల దేవరాపల్లి మండలం కలిగొట్లలో టిడిపి ఆధ్వర్యంలో రచ్చబండ, ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. మాడుగుల నియోజకవర్గ టిడిపి నాయకులు పైలా ప్రసాదరావు వైసిపి ప్రజా వ్యతిరేక విధానాలను విమర్శించారు. అన్యాయంగా అర్హులైన వారి, టిడిపి సానుభూతిపరుల పెన్షన్లను తొలగిస్తున్నారని ఆరోపించారు. ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించారు.

తెలుసుకోండి

## ఏజెన్సీ ప్రాంతాల్లో కుంటుపడిన అభివృద్ధి

డుంబ్రిగుడ మండలంలోని గుంటసీమ పంచాయతీ పరిధి సోభూరులో పంచాయతీ టిడిపి నేతలు మంగళవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. అరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏజెన్సీ ప్రాంతంలో అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబుని సీఎంని చేయాలని కోరారు.



# రాష్ట్రాన్ని 30 ఏళ్లు తాకట్టు పెట్టే పరిస్థితికి తీసుకొచ్చారు

-జీతాలిస్తే, పింఛన్లు ఇచ్చే పరిస్థితి లేదు

-టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి పరిపాలన అధ్వానంగా ఉందని, అధికారులకు జీతాలు ఇస్తే పింఛన్లు ఇచ్చే పరిస్థితి లేదని, ప్రభుత్వ పథకాలు ఇస్తే ఆ నెల జీతాలు చెల్లించే పరిస్థితి లేదని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష వైసిపి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పలాస, కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో 22, 23 వార్డులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆమెకు టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఇష్టానుసారంగా విద్యుత్ చార్జీలు పెంచు తోందన్నారు. అధికారం చేపట్టిన వెంటనే మద్యపాన నిషేధం చేస్తానని చెప్పి మద్యం ధరలను మూడు రెట్లు పెంచి 30 ఏళ్ల పాటు రాష్ట్రాన్ని తాకట్టు పెట్టే పరిస్థితి జగన్ తీసుకొచ్చారని విమర్శించారు. విశాఖపట్నంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు 20వేల ఎకరాలు ఆక్రమించి ప్రభుత్వ భూములకు గుండు కొట్టారన్నారు. వైయస్సార్ చేయూత పథకం పేరుతో అత్తకు వస్తే కోడలకు రావడంలేదని, తల్లికొస్తే కూతురుకు ఇచ్చే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు.

# ధరలు పెంచుతూ ప్రజల పొట్ట కొడుతున్న వైసిపి ప్రభుత్వం

సంతబొమ్మాళి మండలం, సంతబొమ్మాళి పంచాయతీలోని బీసీ కాలనీలో మండల టిడిపి నాయకులు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. వైసిపి ప్రభుత్వం ప్రజలకు అన్యాయం చేస్తోందని, ధరలు పెంచుతూ ప్రజలు పొట్ట కొడుతున్నారని ఆరోపించారు. ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకొని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నమ్మక ద్రోహం చేశాడని ఆరోపించారు. ఈ ప్రభుత్వాన్ని గెలిపించడం ప్రజల ఖర్మ అని అన్నారు. ఇంటింటికి వెళ్లి టిడిపి హయాంలో అభివృద్ధి జరిగిందని వైసిపి వచ్చిన తర్వాత అభివృద్ధి లేకుండా గ్రామాలు బోసిపోయాయని అన్నారు.

పిలుపు

## చంద్రబాబును మళ్లీ సీఎం చేద్దాం

రానున్న ఎన్నికల్లో టిడిపి అధికారం చేపడుతుందని, ప్రజలకు మంచి పరిపాలన అందించి రాష్ట్రాన్ని బాగు చేసే పనిని చంద్రబాబు తీసుకున్నారని, అందుకు ప్రతి ఒక్కరూ టిడిపికి సహకారించాలని కోరారు. చంద్రబాబును సీఎం చేద్దామని పిలుపునిచ్చారు.



## రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులపై జగన్ గుండెల్లో రైళ్లు

రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు జగన్మోహన్‌రెడ్డికి తెలిసి పోయాయని, అందుకే ఆయన గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. శ్రీకాకుళం గూనపాలెంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' నిర్వహించారు. రాష్ట్రంలో పాలన పూర్తిగా గాడితప్పిందని, మళ్లీ బాగుపడాలంటే అది చంద్రబాబుతోనే సాధ్యమని ప్రజలు భావిస్తున్నారని చెప్పారు. ఈ విషయం ఇటీవల ఉత్తరాంధ్రలో చంద్రబాబు పర్యటనతో స్పష్టమైందన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ చంద్రబాబు సీఎం అవుతారని.. ప్రజలు కూడా ఇదే కోరుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో విద్యుత్ చార్జీల నుంచి పెట్రోల్, డీజిల్, ఇసుక, నిత్యావసర ధరలు పెరగడంతో సామాన్యులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మొన్నటి వరకు రౌడీయిజం కడప వరకే ఉండేదని, ఇప్పుడు రాష్ట్రమంతా పాకిపోయి. ఆందోళనకర పరిస్థితులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.




LISTEN

నర్సీపట్నం నియోజకవర్గం, గొలుగొండ మండలం ఏటిగైరంపేట గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న మాజీమంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఇతర టిడిపి నాయకులు

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/



ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న వైసిపి ప్రభుత్వానికి ఓటుతో సమాధానం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఇచ్చిన హామీల అమలును తుంగలో తొక్కారు.

-వేగుళ్ల జోగేశ్వరరావు, ఎమ్మెల్యే

# అర్ధంలేని నిబంధనలతో పెన్షన్లు తొలగింపు: ఆందోళనలో పేదలు

-పేదల జీవితాలతో ఆడుకుంటోంది
-బండారు సత్యానందరావు

జగన్‌మోహనరెడ్డి ప్రభుత్వం కొత్త నిర్ణయాలతో పెన్షన్‌దారుల జీవితాలతో ఆడుకుంటుంది. కొత్తపేట నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో 976 మందికి వివిధ కారణాలతో పింఛన్లు తొలగించారు. వాడపాలెం తన స్వగృహంలో జరిగిన సమావేశంలో బండారు సత్యానందరావు మాట్లాడుతూ, రకరకాల నిబంధనలతో జగన్ ప్రభుత్వం పేదలకు పథకాల్లో కోతలు పెడుతోందన్నారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నేడు అసమర్ధ నిర్ణయాలతో పెన్షన్లు తొలగిస్తున్నారన్నారు.



LISTEN

వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు వైసిపి ప్రభుత్వం మీటర్లు బిగించే నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఏలూరు ఎలక్ట్రికల్ ఆఫీస్ వద్ద టిడిపి నాయకులు ధర్నా నిర్వహించారు.అనంతరం సత్యవరప్రసాద్, పాలి ప్రసాద్ మెమెరాండం అందచేశారు.

## అభివృద్ధి ఘనత టిడిపి ప్రభుత్వానిదే: జ్యోతుల నవీన్

మహిళలు పసుపు చీరలు కట్టుకుని అశేష జన వాహిని మధ్య జగ్గంపేట టౌన్‌లో ఎనిమిదో రోజు జ్యోతుల నవీన్ పాదయాత్ర సాగింది. మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి, కాకినాడ జిల్లా మహిళా అధ్యక్షురాలు సుంకర పావని, జిల్లా మహిళా కమిటీ సభ్యులు సంఘీభావం తెలిపారు. జ్యోతుల నవీన్ మాట్లాడుతూ గత ప్రభుత్వం జగ్గంపేటలో సిమెంట్ రోడ్లు వేసి ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించి ప్రజలకు దాహార్తి తీర్చిన ఘనత తమకే దక్కుతుందన్నారు. ఈ ప్రభుత్వం వచ్చి నాలుగేళ్లయినా ఎక్కడ ఒక తట్ట మట్టి కూడా వేసిన పాపాన పోలేదని ఆయన ధ్వజమెత్తారు.

ఉత్సాహం

### ఎమ్మెల్యే మంతెన సైకిల్ యాత్ర

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆక్వా రైతులు వ్యవసాయదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు సైకిల్ యాత్ర చేపట్టారు.రెండో రోజు యాత్రకు రాయుడు వానిగుడెం ప్రజలు స్వాగతం పలికారు.

ప్రశ్నించాలి

### ఏపీలో వ్యాపారస్తులకు ఇదేం ఖర్మ

భీమవరం పట్టణంలో వ్యాపారస్తులకు ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని టిడిపి వాణిజ్య విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గునుపూడి తిరుపాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ఆది వారం బజార్ సెంటర్లోని అమరజీవి స్వర్గీయ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం వ్యాపారస్తులను కలిసివారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ ఏపీలో జగన్ ప్రభుత్వం వ్యాపారస్తులపై అధిక పన్నులు విధిస్తున్నారని విమర్శించారు. మెంటే పార్థసారథి తదితరులు మాట్లాడారు.



LISTEN

భీమవరంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో మండవల్లి ఈశ్వర్, తుంపుటి వెంకట కృష్ణ గుప్తా, ఎద్దు ఏసుపాదం, తోట సీతారామలక్ష్మి తదితరులు.

సంక్షిప్తం

ఆవస్యకత

### వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలి

రాబోయే ఎన్నికల్లో జిల్లాలో యాదవ కులస్తులకు 2 ఎమ్మెల్యే, 1ఎంపీ సీట్లను కేటాయించాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వర రావు కోరారు. జంగారెడ్డిగూడెం దండమూడి కల్యాణ మండపంలో జరిగిన ఏలూరు జిల్లా యాదవ సంఘ సమావేశంలో పలువురు యాదవ సోదరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సాయిల సత్యనారాయణ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

నిరసన

### రాష్ట్రాన్ని తాకట్టు పెట్టేందుకు సీఎం జగన్ సిద్ధం

ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో పూర్తిగా విఫలమయ్యారని, చివరికి రాష్ట్రాన్ని కూడా తాకట్టు పెట్టడానికి సిద్ధమయ్యారని రాజమండ్రి రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి ధ్వజమెత్తారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి అవినీతి, అక్రమాలు, రైతులను మోసం చేయడంలోను నెంబరు వన్ అని ఆయన విమర్శించారు.

జ్ఞాపకం

### బడేటి కోట రామారావుకు ఘన నివాళి

ఏలూరు మాజీ శాసనసభ్యులు బడేటి కోట రామారావు(బుజ్జి) వర్ధంతి సందర్భంగా ఏలూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుజ్జి సోదరులు, ఏలూరు టిడిపి బాధ్యులు బడేటి రాధాకృష్ణ(చంటి), గన్ని వీరాంజనేయులు నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. బడేటి కోటరామారావు విగ్రహానికి పూలమాలవేసి ఆయన పార్టీకి చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో పలువురు మాజీ కార్పొరేటర్లు, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/

ఏవేవో సాకులు చెప్పి ఈ వయస్సులో వృద్ధులకు ఎంతో అవసరమైన వృద్ధాప్య పెన్షన్లకు తొలగించడం దారుణం. ఒక్కచాన్స్ ఇచ్చినందుకు ప్రజలను పూర్తిగా మోసం చేశారు.

- దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి



# ఏపీని నేరాంధ్రప్రదేశ్‌గా చేసిన జగన్ ఒకే వారంలో 20 అరాచక ఘటనలు

ఆరోపణ

రాష్ట్రంలో మూడేళ్లుగా అరాచక పాలన జరుగుతున్నా ముఖ్యమంత్రి కనీసం హోంశాఖ సమావేశం కూడా నిర్వహించలేదని, ఈ ఒక్క వారంలోనే ఇరవై అరాచక ఘటనలు జరిగాయని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్ ఆరోపించారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని టిడిపి కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడారు. మాచర్లలో టిడిపి నేతబ్రహ్మారెడ్డి, కార్యకర్తలపై దాడిచేసి వారిపైనే కేసులు పెట్టారని, నరసరావుపేటలో మసీదు వివాదంలో ముస్లిం పెద్దను హత్య చేశారన్నారు.పెనమలూరులో మహిళపై సామూహిక అత్యాచారం జరిగితే పోలీసులు పసిగట్టలేదని, పుంగనూరులో జీసీ నాయుడుకు నవీన్ కుటుంబ మీద దాడిచేసి తిరిగి బాధితుల మీదే అక్రమ కేసులు బనాయించారని, గుడివాడ టిడిపినేత రావిపై దాడి చేశారని మీడియాను సైతం తరిమి కొట్టారన్నారు. పొన్నూరులో వంగవీటి రంగా బ్యానర్లు కోసి, నూజెండ్లలో ఎన్టీఆర్ విగ్రహం ధ్వసం చేసి విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేశారని, రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలే జగన్ ప్రభుత్వ రాక్షస పాలనకి నిదర్శనమని శ్రీనివాస్ ఆరోపించారు

విన్నపం

## బెజవాడను కాపాడుకుందాం

బెజవాడను రౌడీరాజ్యం నుండి కాపాడుకోవాలని, వైసిపి మళ్లీ అధికారం లోకి వస్తే అరాచకాలు మరింత పెరుగుతాయని, టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వహక కార్యదర్శి ధనేకుల వెంకటసుబ్బారావు కోరారు.

సంక్షిప్తం

ఆందోళన

## జగ్గయ్యపేటలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

మేడికొండూరు మండలం పేరేచర్ల గ్రామంలో మంగళవారం 'ఇదేం ఖర్మ తమన రాష్ట్రానికి' కార్యక్రమం జరిగింది. గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే తాడికొండ నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి తెనాలి శ్రావణ్‌కుమార్ పాల్గొని ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ అసమర్థ పాలన గురించి వివరించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపిని గెలిపించి ప్రస్తుత అవినీతి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు.

పరామర్శ

## టీడీపీ నేతకు మండలి బుద్ధప్రసాద్ పరామర్శ

చల్లపల్లికి చెందిన టీడీపీ నేత, తెలుగునాడు ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి రావి చిట్టిబాబును మంగళవారం మచిలీపట్నంలోని డాక్టర్ తోట ప్రేమ్ ఆసుపత్రిలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పరామర్శించారు. గత రాత్రి చిట్టిబాబు గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతుండటంతో రెండు స్టెంట్లు వేయటం జరిగింది. ఆసుపత్రికి వచ్చిన మండలి చిట్టి ఆరోగ్య పరిస్థితిపై వైద్యునితో చర్చించారు.

ఆవేదన

## సంచుల కోసం ఆర్బీకేల్లో రైతుల ఎదురుచూపులు

రైతులు పండించిన పంటలకు తప్ప మిగిలిన ధరలన్నీ పెరుగుతున్నాయని, కష్టనష్టాలకోర్చి పండించిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు రైతులు అర్బీకేల్లో సంచుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని తిరువూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి శావల దేవదత్ ఆవేదన వ్యక్తం చేశారు. విస్సన్నపేట మండలం కలగర రామచంద్రాపురంలో తెదేపా నేతలతో కలిసి 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'లో ఆయన పాల్గొని మాట్లాడారు.



LISTEN

టిడిపి ఆధ్వర్యంలో విజయవాడలో మంగళవారం జరిగిన అఖిలపక్ష సమావేశంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న టిడిపి నేతలు అచ్చంనాయుడు, కొల్లు రవీంద్ర, దేవినేని ఉమా, టిడి జనార్ధన్ తదితరులు





LISTEN

దివంగత సినీ నటులు కైకాల సత్యనారాయణ, చలపతిరావుల కుటుంబ సభ్యులను మంగళవారం హైదరాబాద్‌లో పరామర్శిస్తున్న టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, పార్టీ నాయకులు

భరోసా

## విజయవాడలోని పలు ప్రాంతాల్లో టిడిపి నేతల పర్యటన

రాష్ట్రంలో నెలకొన్న అరాచక పాలన, దాడులు, దుర్మార్గాలను ప్రజలు తెలియజేసేందుకు, ఇంటింటికి వెళ్లి ప్రజాసమస్యలు తెలుసుకునేందుకు తెలుగుదేశం చేపట్టిన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని బుధవారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 54వ డివిజన్‌లో నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్, మైనార్టీ నాయకులు ఎమ్ఎస్ బేగ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్, ఎన్టీఆర్ జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి సాలిపల్లి వెంకట రాధాకృష్ణ పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. డివిజన్ టిడిపి అధ్యక్షుడు సయ్యద్ సలీమ్ నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమం ఆబోతుల వారి వీధి, గాంధీ బొమ్మ, కట్టావారి వీధి ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిలిచిపోయిన పలు అభివృద్ధి పనులను పరిశీలించి నియోజకవర్గ పార్టీ కార్యాలయానికి అందించారు. ఈ సందర్భంగా ప్రజలు వారి ఇబ్బందులను టిడిపి నాయకులకు వివరించారు. నాయకులు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సమస్యలన్నీ పరిష్కారమవుతాయని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

# దక్షిణ కోస్తా



అర్హత కలిగిన వారికి పింఛన్ తొలగిస్తున్నట్లు నోటీసులు ఇచ్చి, సమయం ఇవ్వకపోవడం దుర్మార్గమైన చర్య. ఏదో ఒక కుంటిసాకుతో పింఛన్ల తొలగింపు దారుణం.

– సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, మాజీమంత్రి

పోరాటం

సిద్ధంకండి

## చంద్రబాబు రూట్‌మ్యాప్ పరిశీలన

ఈనెల 28, 29, 30 తేదీల్లో టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నెల్లూరు జిల్లా పర్యటన సందర్భంగా కావలి నగరంలోని జీపీఎస్ సెంటర్ వద్ద జరుగనున్న పబ్లిక్ మీటింగ్ సభా స్థలాన్ని, రూట్ మ్యాప్‌ను, చంద్రబాబు బస చేయనున్న కల్యాణ మండపాన్ని టీడీపీ నేతలు పరిశీలించారు. బీద రవిచంద్ర, అనగాని సత్యప్రసాద్, జీసీ జనార్దన్ రెడ్డి, అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు.

ఇదేం పాలన

## ఎస్టీ గిరిజనులకు పథకాలు ఇవ్వడంలో వైసిపి విఫలం

ఒంగోలు పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు కాండ్లావత్ సేవ్యా నాయక్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్టీ సెల్ సమావేశం ఒంగోలు పార్లమెంట్ కార్యాలయంలో జరిగింది. ముఖ్య అతిథిగా టీడిపి రాష్ట్ర ఎస్టీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ ఎం దారునాయక్ పాల్గొన్నారు. ఎస్టి గిరిజనులకు సంక్షేమ పథకాలు ఇవ్వడంలో వైసిపి ప్రభుత్వం విఫలం అయిందన్నారు. విదేశీ విద్యకు ఎలాంటి పథకాలు లేవన్నారు.

తెలుసుకోండి

## పింఛన్ల విధానం ప్రవేశపెట్టిందే తెలుగుదేశం పార్టీ

సర్వేపల్లి నియోజకవర్గంలోని వెంకటాచలంలో సోమవారం టీడిపి కార్యాలయంలో మండల అధ్యక్షుడు గుమ్మడి రాజా యాదవ్ మాట్లాడారు. పింఛన్ల విధానం ప్రవేశపెట్టింది టీడిపి ప్రభుత్వమేనని, కానీ వాటిని తొలగించిన ఘనకార్యం వైసిపికే దక్కిందన్నారు. రూ.200లుగా ఉన్న పింఛను 2014లో చంద్రబాబు రూ.2,000 చేశారనన్నారు. అందరికీ పింఛన్లు అందాయని తెలిపారు.



LISTEN

పిట్టవానిపాలెం, బాపట్ల, చందోలు గ్రామాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికిలో పాల్గొన్న బాపట్ల నియోజకవర్గ టీడీపి ఇన్‌చార్జి వేగేశన నరేంద్ర వర్మ, ఇతర నాయకులు

# వైసిపి నిరంకుశ పాలనలో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు: వేగేశన

అధ్వాన్నం

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం బాపట్ల నియోజకవర్గంలో చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మంగళవారం పిట్లవానిపాలెం మండలంలోని పిట్లవానిపాలెం, చందోలు, బాపట్లలోని 3.11వ వార్డుల్లో నాయకులతో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఇంటింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ ఇచ్చిన సర్వే పత్రాలలో నింపి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వైసిపి ప్రభుత్వ నిరంకుశ పాలనతో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని వర్మ అన్నారు. రాష్ట్రాన్ని అన్నివిధాలా దిగజార్చి ప్రతి ఒక్కరూ ఇదేం ఖర్మ అనుకొనే పరిస్థితికి తీసుకొచ్చారన్నారు. టీడీపీ నాయకులు ఇంటింటికి వెళుతుంటే ప్రజలు వారి సమస్యలను ఏకరవుపెడుతున్నారు. ప్రజలు తెలిపిన ప్రతి సమస్యను పరిష్కరించాడానికి టీడిపి తరపున పోరాటం చేస్తామని, అవసమైతే కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు అండగా ఉంటామని నరేంద్ర వర్మ తెలిపారు. పిట్లవానిపాలెం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, బాపట్ల పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దారుణం

## సంక్షేమం పేరుతో అరాచకాలు

సంక్షేమం పేరుతో రాష్ట్రంలో అరాచకాలు సృష్టిస్తున్నారని నరేంద్ర వర్మ విమర్శించారు. లేని, పోని సాకులతో ఉన్న పింఛన్లు తొలగించి, అవ్వ తాతలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించి, చంద్రబాబును సీఎంను చేయాలని కోరారు.



LISTEN

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నినాదంతో భట్టిప్రోలు మండలంలోని చింతమోటు, పెసర్లంక, పెదలంక గ్రామాల్లో "రచ్చబండ"కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు, తదితరులు.

## వైసీపీ అసమర్థ, అస్తవ్యస్త విధానాలతో ప్రజలకు ఇక్కట్లు

చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఎం.ఎం. కొండయ్య ఆధ్వర్యంలో వేటపాలెం మండలంలోని చల్లారెడ్డి పాలెం గ్రామ పంచాయతీలోని పొట్టి సుబ్బయ్య పాలెంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. కొండయ్య మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ అసమర్థ, అస్తవ్యస్త పరిపాలనలో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. అధిక ధరలు, కరెంట్, ఆర్టీసీ చార్జీల పెంపుదల సతమతమవుతున్నారన్నారు. ప్రస్తుతం అవ్వ, తాతలకు పింఛన్లలో కోత పెట్టి పరోక్షంగా వారి మరణానికి జగన్ కారకుడువుతున్నాడన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకాలని కోరారు.

చైతన్యరథం



వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించే ఆలోచన ప్రభుత్వం మానుకోవాలి. విరమించుకోని పక్షంలో టీడీపీ ఆధ్వర్యంలో రైతులకు అండగా నిలబడతాం.
–అమీర్‌బాబు, టీడీపీ కడప నియోజకవర్గ ఇన్‌చార్జి

https://www.telugudesam.org/

## సంక్షిప్తం

ఐక్యత

### ఓటరు వెరిఫికేషన్ కార్యక్రమం వేగవంతం కావాలి

గుంతకల్లు నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే ఆర్. జితేంద్ర గౌడ్, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ఆర్. పవన్ కుమార్ గౌడ్ అధ్వర్యంలో గుంతకల్లు పట్టణ క్లస్టర్ ఇంచార్జ్‌లు, బూత్ కన్వీనర్లుతో ముఖ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పవన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుతం ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం నడుస్తున్నందున ప్రతి ఒక్కరు ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు.

సమస్యలు

### ఆదోని పట్టణంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

ఆదోని పట్టణం 36వ వార్డులో 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, క్లస్టర్ యూనిట్ సభ్యులు కలిసి ఇంటింటికి తిరిగి ప్రజలలో మమేకమై సమస్యలు తెలుసుకున్నారు.వాటి పరిష్కారానికి హామీ ఇచ్చారు. కార్యక్రమానికి ఆదోని టీడీపీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు హాజరై పర్యవేక్షించారు. అక్కడున్న ప్రజలు, వారి వీధి సమస్యలను వివరించారు.

భరోసా

### ప్రజల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తాం

పెళ్లిమర్రి మండలం పాత సంగటి పల్లె గ్రామపంచాయతీ పరిధిలోని పాత సంఘటి పల్లె గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కర్నాటి చంద్రబాబు రెడ్డి, యూనిట్ ఇన్చార్జి మైసూరా రెడ్డి, శివ శంకర్ రెడి తదితరులు ఇంటింటికి తిరిగారు. నిరుద్యోగం, విద్యుత్ సమస్య ఇసుక మాఫియా అవినీతి దుర్భరమైన రోడ్ల విషయాలను నమోదు చేయించారు.



LISTEN

రైతు మోటార్లకు మీటర్లు బిగించవద్దంటూ తిరుపతిలో విద్యుత్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి వినతి పత్రం అందచేస్తున్న టీడీపీ నేతలు నరసింహ యాదవ్, రావూరి రాధాకృష్ణ నాయుడు తదితరులు

ఉత్సాహంగా

### చంద్రబాబును సీఎంగా చేసుకోవాలి

తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు జి నరసింహ యాదవ్, తిరుపతి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మన్నూరు సుగుణమ్మ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం 3వ డివిజన్‌లో జరిగింది. కార్యక్రమంలో వార్డు సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు. నారా చంద్రబాబు నాయుడును గెలిపించి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి కృష్ణ యాదవ్, యూనిట్ ఇంచార్జి కోడూరు బాలసుబ్రమణ్య, నగరపార్టీ అధ్యక్ష ప్రధానకార్యదర్శి పట్టికుంట చినబాబు మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులను వైసిపి ప్రభుత్వం విస్మరించింది: వెంకటరెడ్డి, చరిత

జాబ్ క్యాలెండర్ విడుదల లేదు
సిపిఎస్ రద్దు హామి మరచింది

నిరుద్యోగులను వైసీపీ ప్రభుత్వం విస్మరించిందని నంద్యాల పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత అన్నారు. కల్లూరు అర్బన్ 26వ వార్డులోని కృష్ణానగర్‌లో టీడిపి రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డితో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌరు వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులకు వైసిపి ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని, జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదని అన్నారు. అధికారంలోకి రాగానే సిపిఎస్ రద్దు చేస్తామన్న హామీ అమలుకు నోచుకోలేదని అన్నారు. మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఉద్యోగులు, నిరుద్యోగులను అన్నివిధాలా మోసం చేసిందన్నారు. ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా పట్టభద్రులు, ఉద్యోగులు ఓటును తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డికి వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే ఇదే వార్డులో ఇదేం కర్మ మన రాష్ట్రంలో కార్యక్రమం కూడా నిర్వహించారు. కార్యక్రమంలో పెరుగు పురుషోత్తంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నిజం

### అభివృద్ధి పథకాల ఘనత టీడిపిదే

పేద బ్రాహ్మణులకు అభివృద్ధి పథకాలు అందించిన ఘనత టీడిపి ప్రభుత్వానిదేనని ఏపీ బ్రాహ్మణ అన్యాక్రాంత ఆస్తుల పరిరక్షణ కమిటీ ఛైర్మన సముద్రాల హనుమంతరావు అన్నారు.బ్రాహ్మణ సేవా సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.



LISTEN

ఆదోని మండలం నాగలాపురంలో "ఇదేం కర్మ మన రాష్ట్రానికి" లో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు

# రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/

జగన్ మూడున్నరేళ్ల పాలనతో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లింది. అభివృద్ధి కుంటుపడింది. దీనిని గమనించిన ప్రజలు చంద్రబాబు పర్యటనలకు వెల్లువెత్తుతున్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలుపు ఖాయం.

-కళా వెంకట్రావు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు





LISTEN

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా పెనుకొండ పట్టణంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న దృశ్యం

నిరసన

## పింఛన్ల రద్దు అన్యాయం: చినరాజప్ప

వృద్దులు, వితంతువులు, వికలాంగుల పింఛన్లను రద్దు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అన్యాయమని మాజీ ఉప ముఖ్యమంత్రి పెద్దాపురం ఎమ్మెల్యే చినరాజప్ప అన్నారు. సామర్లకోట తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మునిసిపల్ కార్యాలయం ఎదుట మంగళవారం పెద్దఎత్తున ధర్నా నిరసన నిర్వహించారు. ప్రభుత్వ చర్యలను వ్యతిరేకిస్తూ పెద్దఎత్తున నినాదాలిచ్చారు. రద్దు చేసిన పింఛన్లను సత్వరం పునరుద్ధరించాలని డిమాండు చేశారు. అనంతరం మునిసిపల్ కమీషనర్ నయీమ్ అహ్మద్‌కు వినతిపత్రం అందజేశారు. పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు కుమారస్వామి, శ్రీకాంత్‌లతో పాటు వివిధ మండలాల నుంచి వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అంతా మోసం

## అడుగడుగునా దోపిడికి గురవుతున్న రైతులు

రైతు రొక్కానికి చిల్లులు పెడుతున్న మిల్లర్లు
కౌలు రైతు పరిస్థితి మరీ ఘోరం

ధాన్యం రైతు ముప్పేట దోపిడీకి గురవుతున్నాడు. మిల్లర్లు, వ్యాపారులు, మధ్యవర్తులు తిమ్మిని బమ్మిని చేసి రైతులను మోసగిస్తున్నారు. మిల్లర్ల, దళారుల ప్రమేయం లేకుండా రైతు భరోసా కేంద్రాల (ఆర్‌బీకే) ద్వారా రైతు పండించిన మొత్తం ధాన్యాన్ని కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) పై కొనుగోలు చేస్తామని ప్రభుత్వం చెబుతుండగా, తేమ శాతం, రవాణా చార్జీల విషయంలో రైతు రొక్కానికి చిల్లులు పెడుతున్నారు. మిల్లర్లు, మధ్యవర్తులు. ధాన్యంలో 16 శాతం తేమ ఉన్నా రైతుకు పూర్తి ఎంఎస్‌పీ చెల్లించాలన్నది ప్రభుత్వ నిబంధన. ఆ పైన 22 శాతం వరకు ఒక్కో పాయింట్‌కు రూ.21 తగ్గించి తీసుకోవాలి. ఇక్కడే మిల్లర్లు మతలబు చేస్తున్నారు. కల్లాల వద్ద, ఆర్‌బీకేల్లో ప్రభుత్వ సిబ్బంది యంత్రాలతో పరిశీలించినప్పుడు తేమ శాతం 16 శాతమే చూపిస్తోంది. అదే ధాన్యాన్ని మిల్లర్ల వద్దకు తీసుకెళ్తే, అక్కడి ప్రైవేట్ మిషన్లు 18 శాతం తేమను చూపెడుతున్నాయి. ఒక్కోసారి 22 శాతం తేమను కూడా చూపిస్తున్నాయి. ప్రభుత్వ ఆర్‌బీకేలో జనరేట్ అయిన రికార్డులను మిల్లర్లు ప్రామాణికంగా తీసుకోకుండా తమ యంత్రాలలో చూపించిన తేమ శాతాన్నే ప్రామాణికంగా చేసుకుంటున్నారు. మిల్లర్ల వద్ద ఉన్న యంత్రాల్లో ఎక్కువ తేమ శాతం చూపించేలా ట్యాంపర్ చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవట్లేదని ఆవేదన చెందుతున్నారు. మిల్లర్లు ధాన్యంలో తేమ శాతాన్ని పెంచి ఎంఎస్‌పీకి కోతలు పెట్టడం ఒక రకం దోపిడీ కాగా, కటింగ్ చేసిన సొమ్మును ముందు రైతులు చెల్లిస్తేనే ధాన్యం తీసుకుంటామనడం మరో రకం దోపిడీ. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతు అకౌంట్‌లోకి ధాన్యం తోలిన మూడు వారాలకు సొమ్ము పడుతుంది. అప్పుడు పూర్తి ఎంఎస్‌పినే రైతు ఖాతాలో పడుతోంది. కౌలు రైతుల పరిస్థితి మరీ ఘోరం. ప్రభుత్వం నుంచి పడే రొక్కం యజమానుల అకౌంట్‌లో జమ అవుతోంది. యజమాని దయ తలిచినప్పుడు కౌలుదారుకు అందుతుంది.

స్పందన

## దివాళాంధ్రప్రదేశ్‌గా చేసిన జగన్: ఉమా

ఆంధ్రరాష్ట్రాన్ని అప్పులుపాలు చేసి దివాళాంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత జగన్‌దే అని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆరోపించారు. రాష్ట్రంలో 15 లక్షల రేషన్ కార్డులు తీసేశారని మండిపడ్డారు, వృద్ధుల పింఛన్ తీసేశారన్నారు. జాబ్ క్యాలెండర్ ఇస్తామని మోసం చేశారన్నారు. ఇసుక ధరలు పెరిగిపోయాయి మధ్య తరగతి ప్రజలు ఇళ్లు కట్టుకునే పరిస్థితులేవని విమర్శించారు. 'ఇదేం ఖర్మ' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి సమస్యలు తెలుసుకున్నారు.



కారణం

## పెన్షన్‌లు కట్ చేయడం దారుణం

ప్రజలకు పెన్షన్‌లు ఇవ్వడం ఎందుకు వాటిని కట్ చేయడం ఎందుకు అని ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ అన్నారు. యలమంచిలి మండలం బూరుగుపల్లిలో మంగళవారం 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో ఆయన పర్యటించారు. జనం జగన్ ప్రభుత్వంలో ఎదుర్కొంటున్న సమస్యలకు అడిగి తెలుసుకున్నారు. ఇచ్చిన ఫించన్‌లను ఏదో కారణం చెప్పి కట్ చేయడం వల్ల ప్రజలు గగ్గోలు పెడుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బోణం నాని పాల్గొన్నారు.

# 1న చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీ

నూతన సంవత్సర, సంక్రాంతి పర్వదిన సందర్భంగా చంద్రన్న కానుక పంపిణీకి గుంటూరులో భారీ సన్నాహాలు జరుగుతున్నాయి. అమెరికాలోని ఉయ్యూరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనవరి 1వ తేదీన చంద్రన్న కానుక పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు హాజరుకానున్నారు. పేదలకు భారీగా జనతా వస్త్రాలు పంపిణీ చేయనుండటంతో అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. తెనాలి శ్రావణ కుమార్, కోవెలమూడి రవీంద్ర తదితరులు సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. సభకు దాదాపు 30 వేలమంది హాజరు కాగలరని అంచనా.



LISTEN

జనవరి 1వ తేదీన చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీ చేయనున్న గుంటూరులోని సభా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న టీడీపీ నాయకులు

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1937 

ప్రముఖ పారిశ్రామికవేత్త రతన్ టాటా జన్మదినం. టాటా చారిటబుల్ ట్రస్ట్‌ల ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు.

వసంతాల తెలుగుదేశం

చైతన్యరథం

బుధవారం, 28 డిసెంబర్ 2022

1923 100 2023

పుట్టినరోజు

ఎన్‌టి రామారావు



ఎన్‌టీఆర్ నేషనల్ ఫ్రంట్ చైర్మన్‌గా జరిగిన సమావేశంలో విపి సింగ్, కరుణానిధి, అచ్యుతానంద్, ఉపేంద్ర తదితరులు

## డబ్బులు రాక రైతుల గగ్గోలు

చెప్పిన మాట, ఇచ్చిన హామీ నిలపుకోవడం వైసిపి జీన్స్‌లోనే లేదనేది నిజం. అన్ని వర్గాల మాదిరిగానే రైతులకు కూడా చుక్కలు చూపిస్తోంది. ఖరీఫ్‌లో రైతులు పండించిన ధాన్యం మొత్తం రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ప్రక్రియ ప్రారంభమై 50 రోజులు గడిచింది. అయిదారు రోజుల క్రితం వరకు 17 జిల్లాల్లో సుమారు 2.5 లక్షల మంది రైతుల నుంచి 14.25 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసింది. ఆ రైతులకు సుమారు రూ.3 వేల కోట్లు చెల్లించాల్సి ఉంది. కాగా ఇప్పటి వరకు లక్ష మంది రైతుల ఖాతాలో రూ.747 కోట్లు మాత్రమే వేశారు. ఇంకా లక్షన్నర మంది రైతులకు రూ.2 వేల కోట్లు రావాల్సివుంది. నెల రోజులుగా ఒక పైసా కూడా ప్రభుత్వం చెల్లించలేదని రైతులు వాపోతున్నారు. నెత్తి, నోరు బాదుకుంటున్నా వైసిపి సర్కార్ విన్పించుకోవడం లేదు. తెలంగాణలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. ఈ ఏడాది మొదటి సీజన్‌లో కంటే 2.41 లక్షల ఎకరాల్లో అదనంగా వరి పండించారు. ఇప్పటికే 55 లక్షల టన్నులకుపైగా ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది. రైతులకు నాలుగైదు రోజుల్లోనే సొమ్ము చేతికందుతోంది. కర్ణాటకలో కూడా 15 రోజుల్లో చెల్లిస్తున్నట్టు అక్కడి అధికార వర్గాల తెలిపాయి. ఏపీలో ఎడాపెడా అప్పులు చేసి వాటికి అసలు, వడ్డీ చెల్లించడానికి ఆదాయం చాలడం లేదు. రైతులకు ఇంకెక్కడి నుంచి తెచ్చిస్తారు. ధాన్యం నింపేందుకు సర్కారు కనీసం గోనె సంచులు కూడా సమకూర్చక పోవటం కొసమెరుపు.

## టీచర్లకు తప్పని వేధింపులు

టీచర్లను ప్రభుత్వం ఇంకా వెంటాడుతూనే ఉంది. ఇప్పుడు బదిలీల్లో ప్రాధాన్యత కేటగిరి పెంచేసి, ఆ సాకుతో టీచర్లను వేధింపులకు గురిచేస్తోంది. వివిధ కారణాలతో ఈ ప్రాధాన్యత కేటగిరి అలా, అలా పెరిగిపోతోంది. కావలసిన వారికి మేలు చేయడానికే ప్రాధాన్యత కేటగిరిని ఇష్టానుసారం మార్చారని ఆరోపణలు వస్తున్నాయి. గతంలో వ్యక్తిగతంగా ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటేనే ఉపాధ్యాయులను ఈ కేటగిరిలో చేర్చేవారు. అందువల్ల జాబితా ఎక్కువగా ఉండేది కాదు. కానీ ఇప్పుడు టీచర్లను ముప్పు తిప్పలు పెట్టాలని భావిస్తున్న వైసిపి సర్కార్ జాబితాలో కుటుంబ సభ్యులను కూడా చేర్చుకోవచ్చని ఉదారంగా ఒక నిబంధన చేర్చడంతో జాబితా చాంతాడంతా అయ్యి అవసరమున్న వాళ్లకు న్యాయం జరగడం లేదు.

## ఆంక్షల కత్తితో సంక్షేమం చిన్నాభిన్నం




శ్రీనివాస ప్రసాద్

వైసీపీ ప్రభుత్వం సంక్షేమ ముసుగు తొలగింది. అసలు స్వరూపం బయటపడింది. దేశంలోనే ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు జరుపుతున్నట్టు గొప్పలు చెప్పుకున్న వైసీపీ, వాటిలో కోతలు పెట్టేందుకు సాకులు వెతుక్కుంటోంది. అసలే అత్తెసరుగా అమలు జరుగుతున్న సంక్షేమాన్ని ఆంక్షల కత్తితో మరింత చిన్నాభిన్నం చేస్తోంది. ప్రధానంగా పింఛన్ల విషయంలో పెద్ద ఎత్తున కోత విధించినట్లు వివిధ ప్రాంతాల నుంచి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పింఛన్లను తొలగించేందుకు అధికారులు, లబ్ధిదారులకు చూపుతున్న కారణాలు




నిర్ఘాంత పోయేలా వున్నాయి. శ్రీకాకుళం జిల్లాలో ఒక వృద్ధురాలికి వేలాది ఎకరాల పొలం వున్నట్టు రావటం, ఇంకొక కుటుంబంలో ఎప్పుడో చనిపోయిన వ్యక్తి ఆదాయపు పన్ను చెల్లించినట్లు తదితర కారణాల వల్ల నెలవారీ సామాజిక పింఛన్లు రద్దుచేస్తున్నట్టు లబ్ధిదారులకు నోటీసులు అందుతున్నాయి. అర్థంపర్థం లేని కారణాలతో పింఛన్లు తొలగించిన వారి జాబితా రోజురోజుకు అధికమవుతోంది. అవన్నీ సాంకేతిక తప్పిదాలు అంటూ అధికార యంత్రాంగం తేలిగ్గా కొట్టిపారేస్తుంది. పింఛన్ల మీదనే ఆధారపడి జీవనం సాగిస్తున్న బడుగుజీవులు తీవ్ర మనస్థాపానికి గురవుతున్నారు. రేషన్ కార్డులు సైతం లక్షల్లో రద్దయినట్టు సమాచారం. విద్యుత్ వాడకం పెరిగిందనే సాకుతో ఎక్కుమందికి రేషన్ కార్డులు కట్ చేసినట్టు వార్తలు వెలువడుతున్నాయి. అమ్మఒడి, విద్యాదీవెన పథకాలదీ అదే పరిస్థితి. రాష్ట్రప్రభుత్వం గతంలో ఎన్నడూ లేనంతగా ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు సైతం ప్రతినెలా జాప్యం జరుగుతున్న నేపథ్యంలో సంక్షేమ పథకాలలో పెద్ద ఎత్తున కోత విధించటం ద్వారా స్వల్పంగానైనా ఉపశమనం పొందాలని భావిస్తోంది. పథకం రద్దయిందన్న బాధ కంటే, అందుకు అధికారులు చూపుతున్న కారణాలే లబ్ధిదారులకు ఎక్కువ ఆగ్రహం కలిగిస్తున్నాయి.

WATCH

LISTEN

# ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం. ఈ మూడున్నరేళ్లలో రాష్ట్రంలోని అన్ని వర్గాల వారిని జగన్ మోసం చేశారు. ఫించన్లు పెంచుతాం అని చెబుతూ ఉన్న పింఛన్లు తొలగించడం చాలా దారుణం.

- కందుల నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే



## ఏమన్నారంటే



### ఆదాయం పెంపు విస్మరించిన ప్రభుత్వం శ్రీరాం రాజగోపాల్

ప్రజల ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి ప్రజలు పస్తులుండే పరిస్థితి సృష్టించిందని టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. జగ్గయ్యపేటలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కరోనా అనంతరం ప్రతి ఒక్కరూ ఆర్థికంగా చితికిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల గురించి ఆలోచించే ఏ ప్రభుత్వమైనా పన్నుల భారం తగ్గించి దన్నుగా నిలుస్తుంది కానీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏ వర్గాన్ని వదిలేది లేదు అంటూ అధిక పన్నులతో ఖజానా నింపుకుంటుందన్నారు.



### జగన్ పాలనలో అడ్డబిడ్డలకు రక్షణ కరవు: పంచుమర్తి

సిఎం జగన్ పాలనలో అడ్డబిడ్డలకు రక్షణ లేకుండా పోయిందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంచుమర్తి అనురాధ అన్నారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న డోన్ నియోజకవర్గంలో మహిళ న్యాయమూర్తికి రక్షణ లేకుండా పోయిందన్నారు. ఇక రాష్ట్రంలో మహిళలకు ఏమి న్యాయం చేస్తారని ప్రశ్నించారు. హోంగార్డు ఇచ్చిన కంప్లైయింట్ సుమోటో తీసుకుని తగిన న్యాయం చేయాలని టిడిపి డిమాండ్ చేస్తుందన్నారు. ఇంతవరకు ఈ ఘటనపై బుగ్గన రాజేంద్రనాథ్ స్పందించకపోవడం వైసిపి హీన చరిత్రకు నిదర్శనమన్నారు. జగన్ ఇప్పటికైనా కళ్లు తెరవాలన్నారు.



### జగన్ ప్రభుత్వంలో మైనార్టీలకు రక్షణ లేదు: నజీర్

వైసిపి ప్రభుత్వంలో మైనారిటీలకు, వారి ఆస్తులకు రక్షణ లేదని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నజీర్ విమర్శలు గుప్పించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ వైసిపి నేతలు వక్ఫ్ బోర్డు ఆస్తుల్ని కొట్టేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వక్ఫ్ బోర్డు భూములు హిందుజాకు ఇవ్వమని ఆదేశాలు ఇవ్వడానికి మంత్రి అమర్నాథ్ ఎవరని ప్రశ్నించారు. వక్ఫ్ బోర్డు భూముల్లో గ్రావెల్‌ను అక్రమంగా తరలిస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని నజీర్ డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం మైనార్టీలపై కక్ష సాధింపు చర్యలు చేస్తుందన్నారు.



### పేదల పక్షాన పోరాడుతాం: సోమిరెడ్డి

పేదల కడుపు కొట్టడమే వైసిపి కర్తవ్యం. పేదాల పక్షాన పోరాడేది టిడిపినే అని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. తొలగించిన ఫించన్లపై జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఆయన అనంతరం మీడియాతో మాట్లాడుతూ అర్హులకు ఫించన్లు ఇస్తామని కలెక్టర్ చెబుతున్నారని, మాకైతే నమ్మకం లేదన్నారు. జిల్లాలో ఎమ్మెల్యేలు, మంత్రులకు బుద్ధుందా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల గురించి పట్టించుకునే వారు లేరన్నారు. ఇరిగేషన్ పనుల్లో భారీ అక్రమాలు ఉన్నాయని చెప్పినా ఎవరూ పట్టించుకోలేదని మండిపడ్డారు. టిడిపి ప్రభుత్వంలో డాటెడ్ భూముల సమస్యలు పరిష్కరించామని గుర్తుచేశారు.

## ఇదేం ఖర్మ



LISTEN

చెరువు కాదిది. జగనన్న లేఅవుట్. ఏలూరు గ్రామీణ మండలం శ్రీపర్రులో 400 మందికిపైగా లబ్ధిదారులకు కేటాయించిన స్థలం చెరువును తలపిస్తోంది.



LISTEN

కోనసీమ కొబ్బరాకు ఎంత అందాన్ని సంతరించుకున్న హిమసీమ వన్నెలు వర్ణింప శక్యమా అల్లవరంలో పంట కాలువలపై మంచు తెరల దృశ్యం.

# జగనన్న ఇళ్లకు ఇసుక కరవు

## లబ్ధిదారులకు చుక్కలు

### ఆవేదన



ఇసుక లేక జగనన్న కాలనీ లబ్ధిదారులకు నెల రోజులుగా ఇసుక అందడం లేదు. ఆయా మండలాల్లోని గ్రామాల పరిధిలో లబ్ధిదారులకు సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు కూపన్లు ఇస్తున్నారు. వీటిని తీసుకొని ఇసుక నిల్వ కేంద్రాల వద్దకు వెళ్తే చుక్కెదురవుతోంది. నెల రోజులుగా కూపన్లపై ఉండే లోగో నిల్వ కేంద్రం వద్ద స్కానింగ్ కావడం లేదు. దీంతో లబ్ధిదారులకు ఇసుక పంపిణీ అందడం లేదు. సింహభాగం గుత్తేదారు సరిహద్దులు దాటించి జేబులు నింపుకొంటున్నారు. డిపోల వద్ద జగనన్న కాలనీ లబ్ధిదారులతోపాటు ప్రభుత్వ పథకాలు, నాడు-నేడు పనులు, వినియోగదారులకు అందుబాటులో ఉంచాల్సి ఉంది. ప్రభుత్వ పనులు, జగనన్న కాలనీల లబ్ధిదారులకు ఉచితంగా అందించాల్సి ఉంటుంది. ప్రభుత్వ పనులు, జగనన్న లబ్ధిదారులకు తక్కువగా ఇస్తూ, బయట మార్కెట్‌లో ఎక్కువగా అమ్మేస్తున్నారు. కేంద్రాల వద్ద వేబ్రిడ్జి లేకపోవడం, అధికారుల పర్యవేక్షణ కొరవడటం.. సీసీ కెమెరాలు పని చేయకపోవడంతో దందాకు మార్గం సుగమమం అవుతోంది. జగనన్న కాలనీ లబ్ధిదారులకు ఐదు యూనిట్లు అందించాలి చాలా చోట్ల తక్కువ లోడింగ్ చేస్తున్నారు.



చైతన్యరథం
https://www.telugudesam.org/

బాదం పప్పు, ఆలివ్ ఆయిల్, తేనెను మెత్తటి పేస్ట్‌లా చేసుకోవాలి. ఆ పేస్ట్‌ను ముఖానికి అప్లైచేసి 20 నిమిషాల తర్వాత చల్లటినీటితో శుభ్రం చేసుకుంటే చర్మం కాంతివంతంగా అవుతుంది. మృతకణాలను తొలగిస్తుంది.



# పట్టుదలతో సాధించింది

దేశంలో అన్నింటికంటే అత్యంత క్లిష్టమైన సివిల్ సర్వీసెస్ ఎగ్జామ్ పాస్ కావాలంటే ఎంతో కష్టపడాలి. రెండుసార్లు విఫలమైనా పట్టువిడవకుండా మూడోసారి రాసి ఐ'ఏ'ఎస్' అనిపించుకున్న యువతి శ్రీధన్య సురేష్. కేరళలో వాయునాడ్లోని పోజుతానా అనే చిన్న కుగ్రామంలో కురిచియ అనే గిరిజన తెగకు చెందిన రోజూవారీ కూలీలు నరేష్, కమల దంపతుల బిడ్డ శ్రీధన్య. తల్లిదండ్రులు బాణాలు అమ్మి పిల్లలను పోషించేవారు. శ్రీధన్య కాలికట్ విశ్వవిద్యాలయం నుండి జువాలజీలో మాస్టర్ డిగ్రీ అందుకుంది. కాలేజీలో చదువుతున్నప్పటి నుండి ఐఏఎస్‌పై ఆసక్తి ఉన్నా సరైన శిక్షణ లేకపోయింది. కానిస్టేబుల్ ఉద్యోగం వచ్చినా వదిలేసి హాస్టల్ వార్డెన్‌గా పనిచేసింది. అలా కొన్నాళ్లకు ఎస్టీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో క్లర్క్ పనిచేస్తుండేది. ఒకరోజు వాయనాడ్ కలెక్టర్ శ్రీరామారావును కలిసింది. ఐఏఎస్ అవ్వాలనే శ్రీధన్య తాపత్రయం చూసిన ఆయన, ప్రిపేర్ అయ్యేలా ప్రోత్సాహించారు. దీంతో ఉద్యోగానికి రాజీనామా చేసి కోచింగ్‌కి వెళ్లింది. షెడ్యూల్డ్‌శాఖ తన చదువుకు ఆర్థిక సహాయం అందించింది. 2018లో సివిల్ సర్వీస్ ఆల్ ఇండియా 410వ ర్యాంక్ సాధించింది. తన కష్టానికి ఫలితం దక్కింది.

### వాస్తవాలు



సివిల్ సర్వీసెస్ ఎగ్జామ్‌లో రెండుసార్లు విఫలమయ్యాను. అయినా సరే వదలలేదు. ఖచ్చితంగా సాధించాలనే ధ్యేయంతో మూడోసారి ప్రయత్నించి విజయం సాధించాను.

– శ్రీధన్య సురేష్



### ప్రశ్న-సమాధానం

## చిన్నపిల్లల చెవిలో గులిమి వస్తే ఏం చేయాలి?

చిన్నపిల్లల్లో వచ్చే చెవికి సంబంధించిన సమస్యలలో గులిమి ఒకటి. దుమ్ము, ధూళి చెవిలోకి ప్రవేశించకుండా నివారించే జిగురు లాంటి పదార్థమిది. చర్మంలోని చెమట గ్రంథుల నుంచి ఇది స్రవిస్తుంది. చెమట లాగానే కొందరిలో మరీ ఎక్కువ. ఉండలు ఉండలుగా బయటికొస్తుంది. దవడల కదలికల వల్ల దానంతట అదే బయటపడుతుంది. ప్రత్యేకించి బడ్స్ ఉపయోగించరాదు. బడ్స్ వాడితే గులిమి లోపలికి వెళ్లే ప్రమాదం ఉంది. కర్ణభేరికి గాయం కావచ్చు. గులిమి ఎక్కువగా ఏర్పడి, బాగా గట్టిపడి బయటికి రాకుండా చెవిలో అడ్డుపడినప్పుడు అనారోగ్య సమస్యలకు దారితీస్తుంది. ఇలాంటి సమస్యలు చిన్నారులలో ఆత్మన్యూనతను కలిగిస్తాయి. కాబట్టి, వెంటనే నిపుణులను సంప్రదించండి.

## పోషకాలతో పాటు జీర్ణశక్తిని పెంచే క్యారెట్ ఖీర్

### వంటకం

క్యారెట్‌తో ఎన్నో ఎన్నో పోషకాలు అందుతాయని అందరికీ తెలుసు. ముఖ్యంగా జీర్ణశక్తిని మరింతగా వృద్ధి చేస్తుందని డాక్టర్లు సలహాలు ఇస్తుంటారు. అయితే రొటీన్‌గా కాకుండా కొంచెం వెరైటీగా క్యారెట్‌తో ఖీర్‌ను చేస్తే అందరూ ఎంతో ఇష్టంగా తినేస్తారు. ఎలా చేయాలో చూద్దాం.

**కావాల్సిన పదార్థాలు**

ఒక కప్పు క్యారెట్ తురుము
1/2 లీటర్ పాలు, 2 టీ స్పూన్స్ నెయ్యి
100 గ్రాములు కోవా, ఒక కప్పు పంచదార, 25 గ్రాములు డ్రైఫ్రూట్స్
1/2 టీ స్పూన్ యాలకుల పొడి

స్టౌవ్ మీద బాణలి పెట్టి కొద్దిగా నెయ్యివేసి వేయించాలి. నెయ్యి కాగిన తర్వాత డ్రైఫ్రూట్స్ వేసి ఉడికించి, పక్కన పెట్టాలి. అలాగే క్యారెట్ తురుమును కూడా చేయాలి. తర్వాత బాణలిలో కొద్దిగా పాలు పోసి మరిగించుకోవాలి. పాలు మరుగుతుండగానే అందులో కోవా కలుపుతూ వుండాలి. అలా పాలను 10 నిముషాలు ఉడికించిన తర్వాత అందులో వేయించి ఉంచిన క్యారెట్ తురుమును, పంచదార వేసి మిక్స్ చేస్తూ మరో 10 నిమిషాలు వేయించాలి. ఇలా వేడి చేసిన అనంతరం క్రిందకు దించేముందు ఇదివరకు వేయించిన డ్రైఫ్రూట్స్‌తో గార్నిష్ చేసుకోవాలి. అంతే క్యారెట్ ఖీర్ రెడీ.



### హెల్ప్ డెస్క్

## రాత్రి అతిగా తింటే హార్మోన్ల వ్యవస్థ గందరగోళం

డార్క్ చాక్లెట్ వల్ల మూడ్స్ మెరుగవుతాయని చాలామందికి తెలుసు. డార్క్ చాక్లెట్ తయారీకి ఉపయోగించే కోకో ఎండార్ఫిన్‌లను విడుదల చేయడంలో సహాయపడుతుంది. పెరుగు వంటి ప్రోబయోటిక్స్, ఇడ్లీ/దోస వంటి పులియబెట్టిన ఆహారాలు, మజ్జిగ వంటి వాటిని భోజనంలో చేర్చుకోవాలి. ఎందుకంటే ఇవి మానసిక స్థితిని మెరుగుపరచడంలో సహాయపడతాయి. సాయంత్రం అవ్వగానే అలసిపోవడం చాలామంది విషయంలో జరుగుతుంది. ఆ సమయంలో హార్మోన్ల స్థాయిని పెంచడానికి ఒక చిన్న కప్పు కాఫీ తాగచ్చు. రోజువారీ ఆహారంలో బత్తాయి, అరటిపండు, పప్పు ఎక్కువగా చేర్చుకోవాలి. రాత్రిపూట పడుకోవడానికి అరగంట ముందు గోరువెచ్చని పాలు తాగడం మంచిది. మంచి నిద్ర పడుతుంది. అతిగా తినడం మానుకోవాలి. అతిగా తింటే హార్మోన్ల వ్యవస్థ గందరగోళం అవుతుంది.

జాతీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/

ప్రజల్లో న్యూనతాభావాన్ని కలిగించడానికి చరిత్ర పేరుతో కల్పిత కథనాలు బోధించారు. వీటిని అధిగమించి ముందుకు సాగాలంటే సంకుచిత భావజాలం నుంచి విముక్తి పొందాలి.
-నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి






# యుద్ధ విరమణకు శాంతి సూత్రం: మోదీతో జెలెన్స్కీ ఫోన్ సంభాషణ

గత నవంబర్‌లో బాలిలో జరిగిన జి-20 సదస్సు తరువాత భారత్ అభిప్రాయాలతో ఏకీభవిస్తున్న తాను భారత్‌తో కలిసి నడవాలనుకుంటున్నానని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాడిమిర్ జెలెన్స్కీ చెప్పారు. జి-20 అధ్యక్ష పదవిని ఈ యేడాది భారత్ నిర్వహిస్తోంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో ఫోన్ సంభాషణ తర్వాత జెలెన్స్కీ ఒక ట్వీట్‌లో ఈ విషయాన్ని తెలిపారు. అందులో తన శాంతి సూత్రాన్ని అమలు చేయడంలో అధ్యక్ష బాధ్యతలను ఉపయోగించాలని భారత్‌కు ఆయన సూచించారు. శాంతి సూత్రంలో ఉక్రెయిన్ ప్రాదేశిక సమగ్రతను రష్యా పునరుద్ధాటించడం, ఉక్రేనియన్ భూభాగం నుంచి రష్యా దళాలను ఉపసంహరించుకోవడం, జరిగిన నష్టానికి పరిహారం చెల్లించడం, యుద్ధ నేరస్థులను శిక్షించడం వంటివి ఉన్నాయి. శాంతి ప్రయత్నాలకు భారత్ మద్దతును మోదీ తెలిపారు. శత్రుత్వాలను తక్షణమే విరమించుకోవాలని మోదీ పిలుపునిచ్చారని.చర్చలు, దౌత్యానికి తిరిగి రావాలని మోదీ సూచించారని ఉక్రెయిన్ అధ్యక్షుడు తెలిపారు. ప్రధానమంత్రితో సంభాషణ తర్వాత జెలెన్స్కీ తన ట్వీట్‌లో ఇలా అన్నారు. 'నేను నరేంద్ర మోదీతో ఫోన్ సంభాషణ చేశాను. జి-20 అధ్యక్ష పదవిని స్వీకరించినందుకు అభినందించాను. ఈ వేదికపైనే నేను శాంతి సూత్రాన్ని ప్రకటించాను. ఇప్పుడు దాని అమలులో భారతదేశ భాగస్వామ్యాన్ని ఆశిస్తున్నాను. రష్యా-ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న యుద్ధానికి ముగింపు పలికేందుకు 'శాంతి సూత్రం' అమలు చేయాలని కోరినట్లు చెప్పారు.

విమర్శ

## ఇదంతా రాహుల్ డ్రామా: బిజెపి ఆరోపణ

భారత్ జోడో యాత్రలో భాగంగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి స్మారక స్థూపాన్ని రాహుల్ గాంధీ సందర్శించడంపై కాంగ్రెస్, బిజెపిల మధ్య మాటల యుద్ధం జరిగింది. అటల్‌ను సందర్శించడం ద్వారా రాహుల్ గాంధీ 'డ్రామా' చేస్తున్నారని బిజేపీ ఆరోపించగా యాత్రకు లభిస్తున్న ఆదరణ చూసి బిజెపి ఉలిక్కి పడిందని కాంగ్రెస్ తిప్పికొట్టింది.



అప్రమత్తం

## పొగమంచుపై ఐదు రాష్ట్రాలకు హెచ్చరిక

రాబోయే 48 గంటలపాటు ఉత్తరాఖండ్, పంజాబ్, హర్యానా, చండీగఢ్, పశ్చిమ రాజస్థాన్‌లోని కొన్ని ప్రాంతాలకు భారత వాతావరణ శాఖ దట్టమైన పొగమంచు హెచ్చరికలు జారీ చేసింది. తూర్పు రాజస్థాన్, పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లకు 24 గంటల హెచ్చరిక అందింది. ఆ తర్వాత పొగమంచు తీవ్రత తగ్గే అవకాశం ఉందని పేర్కొంది.



రెడీ టు ఫైట్

## కశ్మీర్ నుంచి అగ్నివీర్ తొలి బ్యాచ్

శారీరక, వైద్య, రాత పరీక్షలు, డాక్యుమెంట్ వెరిఫికేషన్‌తో సహా కఠినమైన పరీక్షల తర్వాత సుమారు 200 మంది అగ్నివీర్ అభ్యర్థులు ఎంపికయ్యారు. వీరిని శ్రీనగర్‌లోని ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్ నుంచి డిసెంబర్ 24న ఇండియన్ ఆర్మీలోని వివిధ రెజిమెంట్లకు చెందిన సుమారు 30 శిక్షణా కేంద్రాలకు పంపారు. డిసెంబర్ 25 నుంచి 30 మధ్య రిపోర్ట్ చేయాలి.

నిరసన

## ప్రభుత్వ అవినీతిపై అసెంబ్లీ ప్రాంగణంలో విపక్షాల నిరసన



ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అవినీతికి పాల్పడుతోందని ఆరోపిస్తూ విపక్ష సభ్యులు మంగళవారం మహారాష్ట్ర శాసనసభ ప్రాంగణంలో 'వార్కారీ'ల తరహాలో ప్రదర్శన నిర్వహించారు. వ్యవసాయ మంత్రి అబ్దుల్ సత్తార్ గతంలో మహా వికాస్ అఘాడిలో మంత్రిగా ఉన్నప్పుడు ఆమోదించిన భూమి 'క్రమబద్ధీకరణ'పై న్యాయస్థానం నోటీసు నేపథ్యంలో ఆయన రాజీనామా చేయాలని ప్రతిపక్షాలు పట్టుబట్టాయి. దీంతో ఉభయ సభలు వాయిదా పడ్డాయి. సివిల్ కోర్టు ఆదేశాల నేపథ్యంలో ప్రైవేట్ వ్యక్తికి అనుకూలంగా పబ్లిక్ 'గైరాన్' (మేత) కోసం రిజర్వు చేసిన భూమిని 'క్రమబద్ధీకరించాలని' ఆదేశించిన సత్తార్‌కు బొంబాయి హైకోర్టు నాగ్‌పూర్ బెంచ్ నోటీసు జారీ చేసింది.

కక్ష సాధింపు

## మరో కులం అతన్ని ప్రేమించిందని పరువు హత్య

ఉత్తరప్రదేశ్‌లో ఫైర్‌పూర్‌లో సోదరి మరో కులం వ్యక్తిని ప్రేమించిందని తెలుసుకుని ఆమెను సోదరుడే అంతమొందించాడు. నిందితుడు, అతని సోదరి శివాని సింగ్ (22) తల్లిదండ్రులు చనిపోవడంతో ఒంటరిగా ఉండేవారు. గ్రామంలో ఒక వ్యక్తితో చెల్లెలు ప్రేమలో పడిందని తెలుసుకున్న నిందితుడు హిమాన్షు చెల్లిల్ని దుపట్టాలో చుట్టి గొంతుకోశాడు. ఆ తరువాత శవాన్ని ఇంట్లోనే పూడ్చిపెట్టాడు. ఆమె కనిపించక పోవడంతో అనుమానంతో గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదుచేశారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

మస్క్ తీసుకుంటున్న నిర్ణయాలు ఒంటెద్దు పోకడలను తలపిస్తున్నాయి. సమాజంలో ఉద్రిక్తతలు తగ్గించి, అసత్య ప్రచారాన్ని అడ్డుకోవాలి. బోల్స్‌కు ప్రాధాన్యం ఇవ్వకూడదు.
- బిల్ గేట్స్, మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు







LISTEN

ఎన్ఆర్ఐ టిడిపి కువైట్ 2 కమిటీ అధ్యక్షుడు మద్దిన ఈశ్వరనాయుడు, కోశాధికారి ఎనుగొండ నరసింహులు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకొని కువైట్‌లో పార్టీ కార్యక్రమాల గురించి వివరించారు.

# కోలుకుంటున్న అమెరికా

## ఆర్థికసాయంపై బైడెన్ ఆమోదముద్ర

గతంలో ఎన్నడూ కనీవినీ ఎరుగని మంచు తుపాను ఇక్కట్ల నుంచి అమెరికా ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. మీటర్ల ఎత్తున పేరుకుపోయిన మంచును తొలగిస్తున్నారు. తీవ్రమైన మంచు తుపాను నేపథ్యంలో అతలాకుతలమైన ప్రాంతాల్లో అత్యవసర సాయం నిమిత్తం విపత్తు సహాయక చర్యల నిమిత్తం అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఆర్థిక సాయాన్ని ఆమోదించారు. తీవ్రమైన శీతాకాలపు తుఫానుకు న్యూయార్క్‌లోని బఫెలో ప్రాంతంలో కనీసం 27 మంది మరణించగా, వేలాది మంది విద్యుత్తు లేకుండా మరణించిన తరువాత అధ్యక్షుడు జో బిడెన్ సోమవారం న్యూయార్క్ రాష్ట్రానికి ఫెడరల్ డిజాస్టర్ రిలీఫ్ ప్రకటించారు. ప్రత్యేకించి, గ్రేటర్ బఫెలో మెట్రో ప్రాంతంలో ప్రయత్నాలను సమన్వయం చేయడానికి ఫెడరల్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీకి అధికారం ఇచ్చారు. రాష్ట్రంలో అత్యవసర ప్రయత్నాలకు మద్దతుగా ఫెడరల్ ప్రభుత్వం పూర్తి శక్తిని అందించడానికి బిడెన్ సోమవారం అర్ధరాత్రి గవర్నర్ కాథీ హొచుల్‌తో మాట్లాడారు. "ఈ సెలవు వారాంతంలో ప్రియమైన వారిని కోల్పోయిన వారితో నా హృదయం ఉంది. మీరు నా మరియు జిల్ ప్రార్థనలలో ఉన్నారు" అని బిడెన్ అంతకు ముందు రోజు ట్వీట్ చేశారు.విపత్తులో మరణించిన వారి కుటుంబాలకు బైడెన్ సంతాపం ప్రకటించారు. పశ్చిమ న్యూయార్క్ రాష్ట్రంపై 4 అడుగుల (1.2 మీటర్లు) కంటే ఎక్కువ మంచు కురిసింది. దీనిని హొచుల్ "జీవితకాలంలో ఒకసారి జరిగే విపత్తుగా అభివర్ణించారు. సోమవారం అత్యవసర సిబ్బందికి సహాయం చేయడానికి వందలాది నేషనల్ గార్డ్ దళాలను మోహరించారు. ఏది ఏమైనప్పటికీ, రోడ్లు కార్లతో నిండిపోయాయి. దాదాపు 30 మంది మరణానికి కారణమైన 1977 మంచు తుఫాను తర్వాత స్థానిక అధికారులు దీనిని బఫెలో-ఏరియా మంచు తుఫానుగా ర్యాంక్ చేశారు.

### అంతర్జాతీయ సరిహద్దుల్ని తెరవనున్న చైనా

అంతర్జాతీయ సరిహద్దులను తిరిగి తెరవాలని చైనా నిర్ణయించింది. దాదాపు అంతర్జాతీయ ఒంటరితనం నుంచి బయటపడినందున దేశానికి ముఖ్యమైన దశగా వచ్చే ఏడాది జనవరి 8 నుంచి అంతర్జాతీయ ప్రయాణికుల కోసం ప్రవేశ నిబంధనలు రద్దు చేయనున్నట్లు ఒక అధికారిక ప్రకటన తెలిపింది. ప్రజల వ్యతిరేక ప్రదర్శనల కారణంగా ఈ నెల ప్రారంభంలో జి జిన్‌పింగ్ పాలన తన కఠినమైన జీరో కోవిడ్ విధానాన్ని సడలించింది.

### మారియట్ హోటల్‌కు వెళ్లొద్దు: హెచ్చరిక

ఇస్లామాబాద్‌లో శుక్రవారం జరిగిన ఆత్మాహుతి బాంబు దాడి ఘటనకు దేశ రాజధానిలోని మారియట్ హోటల్‌లో అమెరికా పౌరులకు ఉగ్రవాద ముప్పు పొంచి ఉందని, ఆ ఫైవ్‌స్టార్ ఫెసిలిటీని సందర్శించకుండా అమెరికా సిబ్బందిని నిషేధించినట్లు పాకిస్థాన్‌లోని అమెరికా రాయబార కార్యాలయం అధికారిక ప్రకటనలో తెలిపింది. ఇస్లామాబాద్‌లోని సౌదీ అరేబియా రాయబార కార్యాలయం కూడా భద్రతా సలహాను జారీ చేసింది.



అవినీతి, మనీ లాండరింగ్ ఆరోపణలపై దోషిగా నిర్ధారణైన మాల్దీవుల మాజీ అధ్యక్షుడు, మాల్దీవుల ప్రోగ్రెసివ్ పార్టీ చీఫ్ అబ్దుల్లా యమీన్‌కు 11 జైలు శిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పు చెప్పింది. ఈ తీర్పుపై త్వరలోనే ఆయన అప్పీలుకు వెళ్లనున్నారు.

కరోనా ఎఫెక్ట్

### కొవిడ్ విలయం, మృతదేహాలతో బారులు

చైనాలో కరోనా మారణహోమం సృష్టిస్తోంది. వేల మంది కొవిడ్ కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ క్రమంలో శ్మశానాల వద్ద భయానక పరిస్థితులు నెలకొన్నాయి. మృతదేహాలతో కుటుంబీకులు బారులు తీరిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి.



మంచు

### జపాన్‌లో హిమపాతం: 17 మంది మృతి

జపాన్‌లో 10 రోజులుగా కురుస్తున్న భారీ మంచు కారణంగా 17 మంది మృతి చెందగా, 90 మందికి పైగా గాయపడ్డారని అధికారులు తెలిపారు. పశ్చిమ తీరంలో ప్రధానంగా హక్కైడో ఉత్తర ప్రాంతంలో వారం రోజులుగా భారీ మంచు కురుస్తోంది. ఫలితంగా కరెంటు లేక ప్రజలకు ఇక్కట్లు తప్పలేదు. ఓగుని పట్టణంలో గత 24 గంటల్లో సుమారుగా మీటరు ఎత్తున హిమపాతం పేరుకుపోయింది.

# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/



'వారిసు' రీమేక్ కాదు. సీక్వెల్ కాదు. పక్కా తమిళ్ ఫిల్మ్. ఇది విజయ్ పేరెంట్స్‌తోపాటు, తల్లిదండ్రులందరికీ డెడికేట్ చేస్తున్నాం. ఈ సినిమాలో అన్ని రకాల హంగులున్నాయి.'

– దిల్ రాజు, నిర్మాత



2

'కాంతార' సినిమా నిర్మాతలు సోమవారం ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ 'కాంతార2' నిర్మించే ఆలోచన ఉందని స్పష్టం చేశారు.



## సౌత్ ఎంట్రీ తారక్ మూవీతోనే: హింట్ ఇచ్చిన జాన్వీ కపూర్

తన గ్లామర్, నటనతో బాలీవుడ్‌లో మంచి గుర్తింపు తెచ్చుకుంది జాన్వీకపూర్. ఇటీవలే ఆమె నటించిన 'మిల్లీ' రిలీజై మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. తాజాగా చెన్నైలోని ఓ స్టోర్ లాంచ్ ఈవెంట్‌కు గెస్ట్‌గా వెళ్లి పలు విషయాలను ప్రేక్షకులతో పంచుకుంది. జాన్వీ ఈ కార్యక్రమంలో తన అప్ కమింగ్ సినిమాల గురించి తెలిపారు. కొన్నిరోజుల నుండి కొరటాల శివ, ఎన్టీఆర్ సినిమాలో జాన్వీ హీరోయిన్‌గా ఎంపికైనట్లు వార్తలు వస్తున్నాయి. అయితే వీటిపై స్పందించలేదు. కాగా తాజాగా జాన్వీ త్వరలోనే సౌత్ సినిమాలో నటిస్తున్నట్లు తెలిపింది. ఈ స్టేట్‌మెంట్‌తో హీరోయిన్‌గా ఆల్‌మోస్ట్ ఆమెనే కన్ఫార్మ్ అయినట్లు తెలుస్తుంది. దీనిపై ఫుల్ క్లారిటీ రావాలంటే మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే.




## అన్‌స్టాపబుల్-2లో పవన్ కళ్యాణ్, పోటోలు వైరల్

బాలకృష్ణ హోస్ట్‌గా చేస్తున్న 'అన్‌స్టాపబుల్ సీజన్-2' డబుల్ సందడితో దూసుకుపోతుంది. సీజన్-1కు అనూహ్య రెస్పాన్స్ రావడంతో ఆహా సంస్థ సీజన్-2ను ఇటీవలే స్టార్ట్ చేసింది. సినీ ప్రముఖుల నుండి పొలిటీషియన్స్ వరకు అందరితో బాలయ్య చేసే అల్లరి ప్రేక్షకులను కనువిందు చేస్తుంది. ప్రభాస్ ఎపిసోడ్ టెలికాస్ట్ కాకముందే పవన్ కళ్యాణ్ రానున్నట్లు వార్తలు రావడంతో ప్రేక్షకుల్లో మరింత ఆసక్తి నెలకొంది. ఇప్పటి వరకు టాక్‌షోలకు రాని పవన్ తొలిసారి అన్‌స్టాపబుల్ షోకు రావడంతో ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెరిగింది. పవన్‌ను, బాలయ్య ఎలాంటి ప్రశ్నలు అడుతాడా అని అందరిలోనూ ఆసక్తి నెలకొంది.

# క్రీడలు

భారత్, శ్రీలంక మధ్య తొలి టి20 మ్యాచ్ జనవరి 3న జరగనుంది.



## డేవిడ్ వార్నర్ వందో టెస్టులో డబుల్ సెంచరీ

డేవిడ్ వార్నర్ డబుల్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. సౌతాఫ్రికాతో మెల్‌బోర్న్‌లో జరుగుతున్న రెండవ టెస్టు రెండవరోజు ఆటలో వార్నర్ చెలరేగాడు. వందో టెస్టులో డబుల్ సెంచరీ చేసిన రెండవ బ్యాటర్‌గా, వందో టెస్టులో సెంచరీ కొట్టిన పదో ప్లేయర్‌గా వార్నర్ రికార్డు క్రియేట్ చేశాడు. వార్నర్ 254 బంతుల్లో 16 ఫోర్లు, రెండు సిక్సర్లతో 200 పరుగులు చేశాడు. అయితే బ్యాటింగ్‌తో అలసిపోయిన వార్నర్ డబుల్ సెంచరీ కాగానే రిటైర్డ్ హార్ట్ అయ్యాడు. ఫిజియో సాయంతో అతను మైదానాన్ని వీడాడు.

### రేపటి మ్యాచ్‌లు

ఆస్ట్రేలియా x సౌతాఫ్రికా
(2వ టెస్ట్ మ్యాచ్ – ఉ.7.20 నుంచి)

# బీసీసీఐ కీలక నిర్ణయం టీ20 జట్టుకు కొత్త కెప్టెన్!



బంగ్లాదేశ్ పర్యటనను ముగించిన భారత్ మరో ఆసక్తికర సమరానికి సిద్ధమవుతోంది. కొత్త ఏడాదిలో సొంతగడ్డపై శ్రీలంకతో టీ20, వన్డే సిరీస్‌లు ఆడనుంది. ఇన్‌సైడ్ స్పోర్ట్ నివేదిక ప్రకారం స్టార్ ప్లేయర్ హార్దిక్ పాండ్యాను భారత టీ20 జట్టుకు కొత్త కెప్టెన్‌గా బీసీసీఐ అధికారికంగా ప్రటించనుందట. తదుపరి టీ20 ప్రపంచకప్ వరకు పాండ్యాకు జట్టు పగ్గాలు అప్పగించే అవకాశం ఉందట. అంటే రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ జట్టులోకి వచ్చినా హార్దిక్ సారథిగానే కొనసాగుతాడు అని ఇన్‌సైడ్ స్పోర్ట్ తెలిపింది. బీసీసీఐ అధికారి ఒకరు ఇన్‌సైడ్ స్పోర్ట్‌తో మాట్లాడుతూ 'భారత కొత్త టీ20 కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యా ఎదగడానికి సమయం ఆసన్నమైంది. ప్రస్తుత జట్టులో రోహిత్ శర్మతో పాటు పలువురు ఆటగాళ్లు 2024 వరకు కొనసాగే అవకాశం లేదు' అని అన్నారు. టీ20 ప్రపంచకప్ 2022 ఓటమి తర్వాత 35 ఏళ్ల రోహిత్ శర్మ కెప్టెన్సీ ప్రమాదంలో పడింది. రోహిత్ శర్మ కెప్టెన్సీలో భారత్ ఈ సంవత్సరం ఆసియాకప్ 2022 ట్రోఫీని కూడా గెలుచుకోలేకపోయింది. టీ20లలో రోహిత్‌కు అద్భుతమైన రికార్డు ఉన్నా.. టైటిల్స్ మాత్రం సాధించలేకపోతున్నాడు. ఈ నేపథ్యంలోనే రోహిత్ టీ20 జట్టుకు కెప్టెన్‌గా కొనసాగడం కష్టంగా మారింది. అదే సమయంలో హార్దిక్ పాండ్యాకు మంచి ట్రాక్ రికార్డు కూడా ఉంది. ఐపీఎల్ 2022లో గుజరాత్ టైటాన్స్ జట్టుకు టైటిల్ కూడా అందించాడు.

చైతన్యరథం

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో బాధితులైన ప్రతి ఒక్కరినీ చైతన్యపరచాల్సిన బాధ్యత తెలుగుదేశంపైనే ఉంది. తెలుగుదేశంతో పోలిస్తే, ఇక్కడున్న పార్టీలన్నీ చిన్నవి. జగన్మోహన్ రెడ్డిని గద్దె దించగలిగేది తెలుగుదేశంపార్టీనే

–జడ శ్రావణ్ కుమార్, జై భీమ్ భారత్ పార్టీ అధ్యక్షులు






# ఎపిలో స్టేట్ స్పాన్సర్డ్ టెర్రరిజం: అఖిలపక్షం

ఎపిలో స్టేట్ స్పాన్సర్డ్ టెర్రరిజం నడుస్తున్నది అని అఖిలపక్షం అభిప్రాయపడింది. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇదే అంశంపై మంగళవారం విజయవాడలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో వైసీపీ మినహా మిగిలిన రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. సమావేశానికి టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అధ్యక్షత వహించారు. రాష్ట్రంలో జరుగుతున్న అప్రజాస్వామిక హింసాత్మక ఘటనలు ఖండిస్తూ సిజెఐ, గవర్నర్‌లకు వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయించారు. ప్రజాస్వామ్య ఉద్యమాన్ని మరింతగా సమన్వయ పరచటానికి రాష్ట్రస్థాయిలో ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక ఏర్పాటు చేయాలని తీర్మానించారు. జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలలో పరిరక్షణ వేదికలు ఏర్పాటు చేయాలని, అన్ని స్థాయిలలో బాధితులకు అండగా నిలవాలని, తీర్మానాలు ఆమోదించారు.







## ప్రజాస్వామ్య రక్షణ కోసం కలసి నడుద్దాం: అచ్చెన్న

సిద్ధాంతాలు, పార్టీలు వేరైనా ప్రజాస్వామ్యాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు తెలిపారు. టీడిపి ఆధ్వర్యంలో మంగళవారం విజయవాడలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రిపై అన్ని వర్గాలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారన్నారు. గత మూడున్నరేళ్లలో ఏపీలో ప్రజాస్వామ్యం పూర్తిగా ఖూనీ అయిందని చెప్పారు. రాష్ట్రానికి ఒక ఫ్యాక్షనిస్టు సీఎం కావడంతో ప్రజలు భావప్రకటనా స్వేచ్ఛను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వైసీపీ మినహా రాష్ట్రంలో ఎవరూ ఉండకూడదనుకుంటున్నారన్నారు. అక్రమంగా కేసులు బనాయించి, జైల్లో వేసినా ప్రతిపక్షాలన్నీ పోరాడుతున్నాయని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి నాయకత్వంలోనే 40 ఏళ్ల చరిత్ర ఉన్న టీడీపీ కార్యాలయంపై దాడి, జోగి రమేష్ ఆధ్వర్యంలో తమ పార్టీ అధినేత చంద్రబాబు ఇంటిపై దాడి ఘటనలు జరిగాయని ఆయన వివరించారు. పల్నాడులో 18 మంది బలహీన వర్గాలకు చెందిన వారిని హతమార్చారని ఆయన ఆరోపించారు. మాచర్ల ఘటనతో రాష్ట్రంలో భయానక వాతావరణం సృష్టించేందుకు ప్రయత్నించారని ఆయన చెప్పారు. సమావేశంలో వైసిపి మినహా మిగిలిన పార్టీల నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

### సంక్షిప్తం

**ఆరోపణ**

పోలీస్, సీఐడీ విభాగాలు అధికారపార్టీకి అనుబంధసంస్థలుగా పనిచేస్తున్నాయని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ అధ్యక్షులు సుంకర రాజేంద్రప్రసాద్ ఆరోపించారు.

**మద్దతు**

ప్రజలకోసం బాధ్యతగల ప్రతిపక్షం చేపట్టే ఏ కార్యక్రమానికైనా తమమద్దతు ఉంటుందని ఏఐసీసీ నాయకుడు నరహరిశెట్టి నరసింహారావు హామీఇచ్చారు.

**దాడులు**

అమరావతి రైతులు, దళితులపై దాడులు, చంద్రబాబు సభలను అడ్డుకోవడం, వాహనాల పై రాళ్లు వేయించడం ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగానే భావించాలని జనసేన నాయకుడు కందుల దుర్గేశ్ అన్నారు.

### అవినీతి

రాష్ట్రంలో వేలకోట్ల అవినీతి జరుగుతున్నా దానిపై ఎవరూ మాట్లాడటం లేదు. సామాజిక పురోగతి సూచిలో రాష్ట్రం 23వ స్థానంలో ఉండటం బాధాకరం అని జన విజ్ఞానవేదిక అధ్యక్షులు లక్ష్మణ్ రెడ్డి అన్నారు. 2014-19తో పోలిస్తే ఈ ప్రభుత్వంలో రాష్ట్రానికి వచ్చే ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులు 14రెట్లు తగ్గాయి. ప్రతి ఊరిలో కల్తీ మద్యం అమ్మకాలు విపరీతంగా పెరిగాయన్నారు.




LISTEN

టిడిపి ఆధ్వర్యంలో మంగళవారం విజయవాడలో స్టేట్ స్పాన్సర్డ్ టెర్రరిజం - సేవ్ డెమోక్రసీ అంశంపై జరిగిన అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న నేతలు

**వేడుక**

## ముందస్తు ఎన్నికల అవకాశం: సిపిఐ రామకృష్ణ



ముందస్తు ఎన్నికలకు వెళ్తే, ఈ ముఖ్యమంత్రి ముందే పోతాడు. ప్రజల్లో తనపై అసంతృప్తి, వ్యతిరేకత పెరుగుతోందని, 2024 వరకు ఆగితే, అసలుకే మోసం వస్తుందని గ్రహించే, ముఖ్యమంత్రి ముందస్తు ఎన్నికలకు వెళ్తాడంటున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలోని పరిస్థితుల్ని ఛాలెంజ్‌గా తీసుకొని, ప్రజలకోసం కలసిరావాలన్నారు.

**ప్రతిపక్షాల భేటీ**

## రాజ్యాంగ విధ్వంసం ఆపాలి: సిపియం

రాష్ట్రంలో జరుగుతున్న రాజ్యాంగ విధ్వంసాన్ని ఆపాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉన్నదని సీపీఎమ్ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తెలిపారు. మోదీ అండతోనే జగన్మోహన్ రెడ్డి పేట్రేగిపోతున్నాడన్నారు. ధర్నాలు, ర్యాలీలు చూస్తేనే ప్రభుత్వం భయంతో వణికిపోతోందని పేర్కొన్నారు. అంబేద్కర్ రాజ్యాంగంలోని భావాలన్నీ సమాధి అవుతున్నాయన్నారు.